# ఛాందోగ్యోపనిషత్తు

**– ఆచార్య రాణి సదాశివమూర్తి**

**ఉపోద్ఘాతము :**

వేదాంతదర్శనములో ప్రస్థానత్రయముగా కీర్తించబడే ఉద్గ్రంథములు ఉపనిషత్తులు. శ్రీవేదవ్యాసభగవానునిచే గ్రథితమైన బ్రహ్మసూత్రములు, శ్రీమద్భగవద్గీత. వీటిలో ఉపనిషత్తులు మిగిలిన రెండు గ్రంథములకు కూడ మాన్యములై ఉన్నవి.

సమస్తవేదాంతగ్రంథసముదాయమునకు తలమానికములు ఉపనిషత్తులు. సాక్షాత్తుగా వేదరాశికి శిరోభాగములు ఇవి. సంహితలు, బ్రాహ్మణములు, ఆరణ్యకములు, యజ్ఞయాగాది కర్మకాండను బోధించునవి కాగా ఉపనిషత్తులు మాత్రము బ్రహ్మవిద్యాబోధకములు. సంసారబీజ విశరణం, బ్రహ్మజ్ఞానబోధనం. సంసారబంధాన్ని శిథిలంచేయటం ఉపనిషత్తుల మూడు ప్రధాన లక్ష్యాలని ఆచార్యభగవత్పాదుల ఉపదేశం.

వేదశిరోభాగములుగా కీర్తించబడే ఉపనిషత్తులలో ఈశ, కేన, కఠ, ప్రశ్న, ముండక, మాండూక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందోగ్య, బృహదారణ్యక ఉపనిషత్తులకు చాలాప్రాధాన్యమున్నది. ఈ పది ఉపనిషత్తులకు, వీటితోపాటు శ్వేతాశ్వతరోపనిషత్తుకు కూడా శ్రీ భగవత్పాదులు భాష్యమును రచించుటచేత ఈ ఉపనిషత్తులకు ప్రాశస్త్యము లభించినది. ఈ వీటిలో ముందు చెప్పిన దశోపనిషత్తులలో బృహదారణ్యకోపనిషత్తు పేరుకు తగినవిధంగా పరిమాణంలోనూ విషయంలోనూ కూడా చాలా పెద్దది. దీని తరువాత పెద్ద ఉపనిషత్తుగా ఎన్నదగినది ఛాందోగ్యోపనిషత్తు.

## ఛాందోగ్యోపనిషత్ స్వరూపపరిచయం

ఇది సామవేదీయ ఉపనిషత్ - ఛన్దోగానాం (ఉద్గాతౄణాం) ఉపనిషత్ అని కూడా దీనికి వ్యవహారము. ఛందోగులంటే సామవేదాన్ని గానం చేసేవారు. యజ్ఞాలలో ఇలా సామవేదాన్ని గానం చేసే ఋత్విక్కులను ఉద్గాతలు అంటారు. వీరికి సంబంధించిన ఉపనిషత్తు చేయబడటంచేత దీనికి ఛాందోగ్యోపనిషత్ అని పేరు వచ్చింది. ఇందులో 8 అధ్యాయములు, 154 ఖండాలు, 628 మంత్రాలు ఉన్నాయి. ఇది గద్యరూపంలో కనబడుతుంది.

1వ అధ్యాయంలో 13 ఖండాలు, 2వ అధ్యాయంలో 24 ఖండాలు, 3వ అధ్యాయంలో19 ఖండాలు, 4వ అధ్యాయంలో 17 ఖండాలు, 5వ అధ్యాయంలో 24 ఖండాలు, 6వ అధ్యాయంలో 16 ఖండాలు, 7వ అధ్యాయంలో 26 ఖండాలు, 8వ అధ్యాయంలొ 15ఖండాలు: మొత్తం – 154 ఖండాలు ఉన్నాయి.

## ఛాందోగ్యోపనిషత్‌లోని కొన్ని విశిష్ట లక్షణాలు

1. మిగిలిన ఉపనిషత్తులవలె ఇది కూడా బ్రహ్మవిద్యాధురంధరులైన గురువులకు, బ్రహ్మజ్ఞాన జిజ్ఞాసువులైన శిష్యులకు, మధ్యన సంభాషణరూపంలో ఉన్నది.

2. మిగిలిన ఉపనిషత్తులలో కేవలం ఒకరిద్దరు శిష్యులకు ఒక గురువుద్వారా బ్రహ్మవిద్యోపదేశం జరగటం మనం చూడవచ్చు. కాని ఈ ఉపనిషత్తులో అటువంటి గురుశిష్యబృందాలు గణాలుగా కనబడుతాయి.

3. వేదాంతదర్శనంలోనినాల్గు ప్రధానమహావాక్యాలు, నాలుగు ఉపనిషత్తుల నుండి గ్రహింపబడ్డాయి. **ప్రజ్ఞానంబ్రహ్మ** అనే వాక్యం — ఐతరేయోపనిషత్ - ఋగ్వేదం నుండి, **అహం బ్రహ్మాస్మి** అనే వాక్యం - తైత్తిరీయోపనిషత్ - యజుర్వేదం నుండి, **తత్త్వమసి** అనే వాక్యం - ఛాందోగ్యోపనిషత్ - సామవేదం నుండి, **అయమాత్మా**

బ్రహ్మ అనే వాక్యం – మాండూక్యోపనిషత్ – అథర్వవేదం నుండి తీసుకోబడ్డాయి. వీటిలో **"తత్త్వమసి"** అన్న వాక్యం ఈ ఉపనిషత్తులోనిదే. దీనికి మన నిత్యజీవితంలో తారసిల్లే అతి సరళమైన ఉదాహరణల ద్వారా వ్యాఖ్యానం చేయబడటం గమనార్హం.

4. మిగిలిన ఉపనిషత్తులు ముఖ్యంగా ఆత్మతత్త్వాన్ని నిరూపించటం. మోక్షసాధనోపాయాలను గురించి చర్చించటం మీదనే ఎక్కువగా శ్రద్ధ వహించినవికాగా ఛాందోగ్యోపనిషత్తు ఆత్మజ్ఞానవిమర్శతోపాటు యావత్తు సమాజం యొక్క నైతికవికాసానికి కావల్సిన మార్గాలను చూపించి. వ్యావహారిక నీతి, రాజనీతి, అధ్యాత్మనీతి – ఇలా నీతి పలువిధాలు. ఇందులో మానవుల వ్యక్తిత్వవికాసానికి, సమాజహితానికి, ఆధ్యాత్మిక ఔన్నత్యానికి కావలసిన బోధనలన్నీ ఈ ఉపనిషత్తులో వెతికినకొద్దీ కనబడతాయి.

ఈ సమాజహిత నైతిక బోధనలన్నీ ఈ ఉపనిషత్తులో కొన్ని ఉపాఖ్యానాలద్వారా, కొన్నివిద్యల రూపంలోనూ ఈ ఉపనిషత్తులో లభిస్తాయి. ముందుగా ఈ ఉపనిషత్తులోని ఉపాఖ్యానాలను తెలుసుకుందాం.

## ఛాందోగ్యోపనిషత్‌లోని ఉపాఖ్యానాలు

### 1. రైక్వ జానశ్రుతి కథ సంవర్గవిద్యోపాసనము

జానశ్రుతి రాజు. దాత, ధార్మికుడు కూడా. రైక్వుడనే శకటచాలకుడు తనకన్న కీర్తిమంతుడని, గొప్పవాడని, హంసలద్వారా విన్న అతడు రైక్వుని తనవద్దకు రప్పించి ఎన్నో కానుకలనిచ్చి తనకు ఒక చక్కటి ఉప దేశమీయమని అడిగాడు. ఆ జానశ్రుతికి రైక్వుడు చేసిన ఉపదేశమే సంవర్గవిద్య. సర్వమును భక్షించునది, తనలోనికి తీసుకొనునది, అంతటిని తనలో ఇముడ్చుకొనునదిసంవర్గమనబడుచున్నది వాయువు. అగ్ని ఆరిపోయినపుడు, సూర్యుడు అస్తమించునపుడు, చంద్రుడు అస్తమించునపుడు, నీరు ఎండిపోయినపుడు, వాయువునందే చేరును. కనుక వాయువే (ఆధిదైవతస్థితిలో)

సంవర్గమని రైక్వుని ఉపదేశము.అదేవిధంగా మానవుడు నిద్రించినపుడు అతని వాక్కు, నేత్రము, శ్రోత్రము, మనస్సు,తదితరములన్నియు ప్రాణమునందే లీనమగును కనుక ప్రాణము కూడ(అధ్యాత్మ)సంవర్గమే అని రైక్వుడు ఉపదేశించినాడు. ఇలా వాయువును కాని ప్రాణమును కాని సంవర్గముగా ఉపాసించుటయే సంవర్గవిద్య. ఈ ఉపాఖ్యానము ద్వారా బ్రహ్మతత్త్వోపదేశమును చేయుటకు ప్రపంచములోని వ్యావహారికభేదములు ఏవీ ఆటంకములు కావని జిజ్ఞాసువు దేశాన్ని పరిపాలించే రాజైనప్పటికీ కడుపేద అయిన గురువుముందు మోకరిల్లవలసినదే అన్న సత్యముగ్రహింపదగినది.

## 2. శౌనక, అభిప్రతారుల కథ

శౌనకుడు, అభిప్రతారి అను ఇద్దరు బ్రహ్మచారులు సంవర్గవిద్యను తెలిసికొన్నారు. వారు భోజనమునకు కూర్చొనుచున్న సమయమున వారి వద్దకు వచ్చిన ఒక జ్ఞాని తనకును భోజనమును పెట్టమని కోరెను. ముందు వారు తిరస్కరించిరి. అపుడు జ్ఞాని అయిన ఆ బ్రహ్మచారి "వాయువు, ప్రాణము సంవర్గమని మీకు తెలిసినది. కాని ఆ రెంటికీసంవర్గము అన్నము. అదియే విరాట్ స్వరూపము. కనుకనే అన్నము పరబ్రహ్మస్వరూపమైనది."అని వారికి మహాసంవర్గ రహస్యమును తెలియజేసినాడు. ఈ సత్యమును ఆ అతిథి ద్వారా తెలిసికొన్న వారు అన్నమే మహాసంవర్గమని గ్రహించినవారై అతిథికి అన్నమును వడ్డించి సంతృప్తి పరచినారు. అతిథికి అన్నము పెట్టక ఎన్నివేదాంతచర్చలను చేసినా అవి నిష్ఫలములని నిజమగు బ్రహ్మతత్త్వవేత్త అన్నమునందు సైతమూ పరబ్రహ్మమును చూసినవాడై అతిథులను సేవించవలెనను సామాజిక ప్రయోజనము తెలిసికొనదగినది.

## 3. సత్యకామజాబాలి కథ బ్రహ్మకళోపాసనము

జబాల అనే వనిత కుమారుడు జాబాలుడు. బ్రహ్మచర్యానికి తగిన వయస్సు రాగానే అతడు తన తల్లిని తన గోత్రము ఏమిటి? తన తండ్రి ఎవరని ప్రశ్నించాడు?

తానుయౌవనములో పతిగృహములో ఉన్న సమయమున వచ్చిన అతిథులను సేవించుటలోనిమగ్నమై ఉండుటచేత గోత్రవిషయమున తాను తెలుసుకోలేకపోయితిని అని అందుచేత ఆతడి గోత్రము తనకు తెలియదని కుమారునిగా నీ పేరు మాత్రమే సత్యకాముడని అని ఆ తల్లిచెప్పింది. అదే సమాధానమును ఆ బాలుడు గురువుకు విన్నవించుకున్నాడు. అతని సమాధానానికి సంతుష్టుడైన గురువు గౌతముడు అతనిని శిష్యునిగా అంగీకరించాడు. అతడికి 400 గోవులను ఇచ్చి అవి 1000 కి చేరేవరకు వాటిని పోషించి తిరిగి రమ్మన్నాడు.

**వృషభము యొక్క ఉపదేశము**

ఆగోవులలో ఉన్న ఒక మహావృషభము (వాయుదేవుడు) అతనిని పరబ్రహ్మము యొక్క ఒక పాదమును చెప్పెదను వినుమన్నాడు.

తూర్పు, పడమర, దక్షిణము, ఉత్తరము అను నాలుగు దిక్కులు నాలుగు కళలు(అంశలు). ఈ నాలుగు కలిపి పరబ్రహ్మము యొక్క మొదటి పాదము. దీని పేరు **"ప్రకాశవంతము"**. దీనిని ఉపాసించటంచేత సాధకుడు లోకంలో మిక్కిలి ప్రకాశవంతుడవుతాడు. రెండవపాదమును నీకు అగ్నిదేవుడు ఉపదేశిస్తాడు అని చెప్పాడు.

**అగ్ని ఉపదేశము**

మరునాటి సాయంకాలం అగ్నిదేవుడు సత్యకామునితో జాబాలా! పృథ్వి, అంతరిక్షము,ద్యులోకము, సముద్రము అనునవి బ్రహ్మతత్త్వము యొక్క రెండవపాదములోని నాలుగుకళలు. ఈ పాదమునకు 'అనంతవంతము'అనిపేరు. దీనిని తెలిసినవాడు అనంత ఐశ్వర్యముకలవాడు కాగలడు. మూడవ పాదమును నీకు హంసబోధించును అనిచెప్పాడు.

## హంసోపదేశము

మరునాటి అగ్నికార్యసమయమున ఒక హంస వచ్చి అగ్ని, సూర్యుడు, చంద్రుడు, విద్యుత్తు, ఇవి బ్రహ్మము యొక్క మూడవ పాదమునకు నాలుగు కళలు. **"జ్యోతిష్మత్"** అని ఈ కళలకు పేరు. ఈ పాదమును ఉపాసించుటచే సాధకులు సమస్త జ్యోతిర్లోకాలనుజయించి జ్యోతిర్మంతులు కాగలుగుతారు. అని చెప్పి నాల్గవపాదమును మద్గువు అను జలపక్షి ఉపదేశించును అని చెప్పింది.

## మద్గువు ఉపదేశము

ప్రాణము, నేత్రము, శ్రోత్రము, మనస్సు అనునవి బ్రహ్మమునకు నాల్గవపాదము యొక్కనాలుగు కళలు. ఈ పాదమునకు **'ఆయతనవత్'** అని పేరు. దీనిని ఉపాసించినవారికి భోగస్థానమైన ఆయతనవత్ప్రాప్తి కలుగును అని ఉపదేశించెను.

ఇలా పాదచతుష్టయముతో కూడిన బ్రహ్మవిద్యోపదేశమును పొందిన సత్యకాముడు1000 గోవులతో గురువువద్దకు వచ్చాడు. అతని తేజస్సును బట్టి అతనికి బ్రహ్మవిద్యోపదేశము జరిగింది అని తెలుసుకున్న గురువు సత్యకాముని ప్రార్ధనపై అతనికి పరిపూర్ణ బ్రహ్మతత్త్వోపదేశమును చేసినాడు.

ఈ ఉపాఖ్యానములో శిష్యులు గురువును సేవించటంలో చూపవలసిన భక్తితత్పరత సర్వజనులు గ్రహించవలసిన విషయము. అదేవిధంగా బ్రహ్మవిద్యలోని వివిధ అంశాలను తెలిసికొనటం ద్వారా సాధకులకు తేజస్సు, ఐశ్వర్యము, జ్యోతిర్లోకప్రాప్తి, సమస్తభోగప్రాప్తి తదితర లౌకికాలౌకిక ప్రయోజనములు కలుగుతాయి అని చెప్పటంఇక్కడ విశేషం.

## 4. ఉపకోసలోపాఖ్యానము(అగ్నివిద్యలేకఉపకోసలవిద్య)

సత్యకాముని శిష్యుడు ఉపకోసలుడు. 12 సంవత్సరములు గురుశుశ్రూష చేసినా గురువు అతనికి బ్రహ్మవిద్యోపదేశము చేయలేదు. శిష్యుడు దిగాలుగా ఉండటం చూసి గురుపత్నిసత్యకామునితో అతనికి ఉపదేశము చేయకూడదా? అని అడిగినది. ఆమెకు సమాధానమీయకనే సత్యకాముడు గ్రామాంతరమునకు వెళ్ళాడు. శిష్యుడు నిద్రాహారములను మానివేశాడు. గురుపత్ని ఓదార్పులకు అతడు మారలేదు. అప్పుడుగార్హపత్య, దక్షిణ, ఆహవనీయములను అగ్నిత్రయము అతనిని చూసి జాలిపడి అతనికి బ్రహ్మ విద్యోపదేశము చేయసాగినవి. “కం బ్రహ్మ. ఖం బ్రహ్మ” అని చెప్పినవి.కమ్ అనగా సుఖము లేక ఆనందము అని విన్నాను. కాని ఖమ్అనగానేమి? అని అగ్నులను అతడు ప్రశ్నించినాడు. రెండింటికి అర్థము ఒక్కటే. కనుక ఆనందమును బ్రహ్మముగా ఉపాసించమని బోధించినవి.

ఆ అగ్నులలో– గార్హపత్యాగ్ని – పృథ్వి, అగ్ని, అన్నము, ఆదిత్యుడు – నాస్వరూపములే. వానిలో ఆదిత్యునందలి పురుషుడను నేనే అని ఎవరు ఉపాసించునో అతడు విగతపాపుడై చిరంజీవి కాగలడు. సకలశ్రేయస్సులను పొందును. అని చెప్పెను.

దక్షిణాగ్ని – నీరు, దిక్కు, నక్షత్రాలు చంద్రుడు – నా స్వరూపములే. వానిలోచంద్రునిలోని పురుషుడను నేనే అని ఉపాసించినవాడు చిరంజీవి అయి సత్సంతానమునుపొందును అని చెప్పెను.

ఆహవనీయాగ్ని – ప్రాణము, ఆకాశము, ద్యులోకము, విద్యుత్తు నాస్వరూపములే. వీటిలో విద్యుత్తునందలి పురుషుడను నేనే అని ఉపాసించినచో సమస్త శ్రేయస్సులను పొందగలడు అని చెప్పెను.

చివరకు అగ్నిత్రయము కలిసి మేముచెప్పిన మూడును కలిసి అగ్నివిద్య అనబడును. “కం బ్రహ్మ, ఖం బ్రహ్మ” అనునది బ్రహ్మవిద్య. దానిని నీ గురువు ఉపదేశించును అని చెప్పెను. గ్రామాంతరమునుండి సత్యకాముడు శిష్యుని నుంచి అగ్న్యుపదేశమును గురించి తెలుసుకొని అతనికి అక్షిపురుష ఆత్మవిద్యను ఉపదేశించెను. సత్యకాముడు ఉపదేశించిన అక్షిపురుషవిద్యబ్రహ్మము తామరాకుపై నీటిబొట్టువంటిది. అది క్రియారహితము, నిరంజనము, పరచైతన్యము. దానిని అక్షిపురుషునిగా (సర్వద్రష్టగా) తెలుసుకొని అనుభవించవచ్చును. అదే ఆత్మ అని పరబ్రహ్మతత్త్వమును ఉపకోసలునికి సత్యకాముడు బోధించెను.

## 5. అవయవ ప్రాణకలహోపాఖ్యానం

అవవయముల మధ్య వచ్చిన తగవులో ప్రాణము శరీరములోని నేత్ర, శ్రోత్రాది అన్ని అవయవములకన్న **“జ్యేష్ఠము, వశిష్టము, ప్రతిష్టము, శ్రేష్ఠము, సంపద, ఆయతనము”** అని నిరూపింపబడినది. ఆట్టి 'ప్రాణమును బ్రహ్మముగా ఉపాసించినచో అన్నలోపముకలుగదు అని ఈ విద్యాసారము. దీనికే ముఖ్యప్రాణోపాసనమని పేరు.

## 6. ప్రవాహణ శ్వేతకేతు కథ (పంచాగ్నివిద్య)

పాంచాలదేశములోని విద్వత్సభకు అధ్యక్షుడు ప్రవాహణుడు. గౌతముని కుమారుడైన శ్వేతకేతువు అనే బ్రహ్మజ్ఞానాన్వేషి ఆ విద్వత్సభకు వచ్చాడు. అతడు తన తండ్రి అయిన గౌతముని నుండి ఉపదేశమును పొందినవాడని ప్రవాహణుడు తెలిసికొని –

1. మరణంతో శరీరమును విడిచిపెట్టిన జీవులు ఏ లోకానికి చేరుకుంటారు?

2. ఆయాలోకములకు చేరిన జీవులు తిరిగి మానవలోకమునకు ఎలా వస్తారు?

3. ఊర్ధ్వలోకములకు వెళ్ళేవారిలో 'దేవయానంలో ప్రయాణించువారు. ఎవరు? పితృయానంలో వెళ్ళేవారు ఎవరు?

4. పితృలోకస్థానము ఎందరుచేరినా ఎందుకు ఇంకనూ స్థానము కలిగినదిగా ఉన్నది?

5. అగ్నిహోత్రంలో పంచమ ఆహుతిలో నీరు పురుషునిగా ఎట్లు రూపమును పొందుచున్నది? అని శ్వేతకేతువుని అయిదు ప్రశ్నలడిగాడు.

శ్వేతకేతువు తన వద్ద సమాధానము లేనివాడై చిన్నబుచ్చుకుని, కోపమునూ తెచ్చుకొని తనకు ఈ విషయములను ఎందుకు బోధించలేదని తన తండ్రియగు గౌతమునిప్రశ్నించినాడు. గౌతముడు ఆ విషయములు తనకు తెలియవని కుమారునకు చెప్పె ఆ విషయములను తెలిసికొనుటకై స్వయముగా ప్రవాహణుని వద్దకు వచ్చాడు. ప్రవాహణుడు క్షత్రియుడు. గౌతముడు బ్రాహ్మణుడు. అందుచేత తాను అతనికి బోధించవచ్చునా అని సంశయించి గౌతముడు మరల మరల అడగటం వలన ఆవిద్యను అతనికి ఉపదేశించాడు. ఆవిద్యలో ద్యులోకము, మేఘము, భూమి, మగవాడు, స్త్రీ – ఈ అయిదును అయిదు అగ్నులని వీటినుండి క్రమముగా శ్రద్ధారూపములో ఉన్న జలమును, సోముని, వర్షమును, అన్నమును, వీర్యమును, దేవతలు హోమము చేసినారని అట్టిహోమము నుండి క్రమముగా – సోముడు, వర్షము, అన్నము, వీర్యము, చివరకు స్త్రీనుంచి జీవులు ఉద్భవించినారని పంచాగ్నులనుంచి జగదుత్పత్తి విధానమును వివరించి ఆపైన మిగిలిన ప్రశ్నలకు కూడ సమాధానమిచ్చినాడు. అందుచేత ఈ విద్యకు పంచాగ్ని విద్య అని పేరు ప్రసిద్ధిలోఉన్నది. ఇది లోకానికి సృష్టివిజ్ఞానరహస్యములను ఎంతో వైజ్ఞానికక్రమంలో వివరించి బోధించునది.

### 7. అశ్వపత్యుపాఖ్యానము

ఒకసారి బ్రహ్మతత్త్వమును గురించి బోధించమని ఉద్దాలక మహర్షివద్దకు ప్రాచీనశాలుడు, సత్యయజ్ఞుడు, ఇంద్రద్యుమ్నుడు, జనుడు, బుడిలుడు అనుఅయిదుగురు గృహస్థులు చేరి ప్రార్థించారు. అపుడు ఉద్దాలకుడు అశ్వపతి అనేమహనీయుడైన మహారాజు మీకు బ్రహ్మోపదేశమును చేయగలడని అక్కడకు వెళ్ళమనిచెప్పాడు. వారు అశ్వపతిని చేరుకున్నారు. ఆ అశ్వపతిమహారాజు వారికి బోధించిన బ్రహ్మవిద్య యేవైశ్వానరవిద్యగా ప్రసిద్ధిచెందినది.పరమాత్మయే వైశ్వానరుడు. ద్యులోకము అతని శిరస్సు. ఆదిత్యుడు నేత్రము. వాయువుప్రాణము. ఆకాశము శరీరము. ఉదకములు బస్తి,పృథ్వి,పాదములు. అట్టివైశ్వానర సంపూర్ణ ఉపాసనముచేసినచో బ్రహ్మత్వసిద్ధికలుగును. మిగిలిన ఉపాసనల అన్నియును అవయవో పాసనములు. అందుచేతనే దీనికి వైశ్వానరవిద్య అనికూడా పేరు.

### 8. ఆరుణి శ్వేతకేతు కథ (తత్త్వమసి)

ఆరుణి అనే మహర్షికి శ్వేతకేతువు అనే కుమారుడు. అతడు తండ్రి అదేశానుసారం గురుకులానికి వెళ్ళి తన 24వఏటి వరకు అక్కడ ఉండి వేదవేదాంగ, శాస్త్రాదిసమస్తవిద్యలను అభ్యసించి విద్యాగర్వంతో తిరిగి తండ్రి వద్దకు వచ్చాడు. తనకుమారుడు గురువులనుండి సమస్తవిద్యలను నేర్చుకున్ననూ తెలిసికొనవలసినతత్త్వవిద్యను తెలుసుకోలేదని గ్రహించాడు. అతనిలోని గర్వమును గమనించాడు.అతనికి తత్త్వబోధ చేయవలసిన అవసరమున్నది అని భావించాడు. తన తండ్రి ఆత్మతత్త్వమును గురించి వేసిన (ప్రశ్నలకు తనవద్ద సమాధానము లేకపోవుటచే) శ్వేత కేతువు అహంకారము తొలగింది. అప్పుడు ఆరుణి అతనికి “తత్త్వమసి” అన్నమహావాక్యమునకు లోకములో మనకు నిత్యం తారసిల్లే ఉదాహరణలద్వారా వ్యాఖ్యానముచేసి బ్రహ్మతత్త్వరహస్యమును అతి సరళంగా బోధించాడు.

తేనెపట్టులోని తేనెలో వాటికి ఆధారభూతమైన పుష్పభేదములు కనిపించని విధంగా, నదులు సముద్రంలో కలిసిన తరువాత నదీభేదము గ్రహింపబడనట్టు, వృక్షమూలములోని జీవము వృక్షమంతటిని చైతన్యవంతము చేసినట్టు అణు రూపములోని ఆత్మతత్త్వము సమస్త జగత్తును చైతన్య పరచుచున్నదన్న విషయమును, అనేక తార్కాణములద్వారా నిరూపించటం ఈ ఉపనిషత్తు యొక్క శాస్త్రీయ వైశిష్ట్యాన్ని తెలియబరుస్తున్నది.

## 9. సనత్కుమార నారదోపాఖ్యానం

చతుర్వేదములను, వేదాంగములను, ఇతిహాసపురాణాదులను ఇతరసమస్త శాస్త్రములను అభ్యసించిన నారదునకు బ్రహ్మవిద్యను గురించి తెలుసుకొనవలెనని కోరిక కలిగినది. అపుడు సనత్కుమారదు అతనికి నామోపాసనము, వాగ్దేవతోపాసనము, మన ఉపాసనము, సంకల్పోపాసనము, చిత్తోపాసనము, ధ్యానోపాసనము, విజ్ఞానోపాసనము, బలోపాసనము, అన్నోపాసనము, అబుపాసనము, తేజోపాసనము, ఆకాశోపాసనము, స్మరోపాసనము, ఆశోపాసనము, ప్రాణోపాసనము అన్న 15 విధములైన ఉపదేశములను గురించి బోధించి వీటన్నింటికన్న మించినది భూమ అని. దానిని తెలుసుకొనుటయే ఆత్మజ్ఞానమని తెలియజేసినాడు.

## 10. దేవాసుర ప్రజాపత్యుపాఖ్యానం

ఒకసారి అసురులు వైరోచనుని నాయకత్వమున, దేవతలు దేవేంద్రుని నాయకత్వమున ప్రజాపతివద్దకు వచ్చి బ్రహ్మోపదేశము చేయమని కోరినారు. అపుడు ప్రజాపతి వారికి అక్షిపురుషవిద్యను ఉపదేశించి ఆవిద్యను అభ్యసించమని వారిని ఆదేశించాడు.

వైరోచనుడు తన శరీరమే ఆత్మ అని భావించి తనకు ఆత్మజ్ఞానము సిద్ధించినదని అసురగణాలలో ప్రకటించినాడు. అతనిని అనుసరించి అసురలందరు శరీరమే ఆత్మ అను భ్రాంతికి లోనైనవారై తమ అన్వేషణ నిలిపివేసినారు. వారిలో అశ్రద్ధ, అహంకారము, ఆతురత, అలక్ష్యత చోటుచేసుకున్నాయి. ఆనాటినుండి మానవలోకంలోకూడా ఈ గుణములకు ఆసురీగుణములను పేరు వచ్చినది. కాని ఇంద్రుడు మాత్రము 101 సంవత్సరములపాటు దీక్షబూని ప్రజాపతి అనుగ్రహముచేత అక్షిపురుష విద్యలోని రహస్యములను తెలుసుకున్నాడు. ఈ ఉపాఖ్యానముద్వారా సమాజము అధ్యాత్మజ్ఞానసంపన్నం కావాలంటే మానవులకు దేవతలలోవలె శ్రద్ధ గురుశుశ్రూషా బుద్ధి, బ్రహ్మచర్యము, తపస్సు ప్రధానసాధనములు కావలెనని తెలుసుకోదగినది. ఇలా పది ప్రధానమైన ఉపాఖ్యానములు ప్రధానముగా సమాజంలో వ్యక్తి, సమష్టి ప్రయోజనములను బ్రహ్మవిద్యద్వారా సంపాదించుట ఏవిధంగా సాధ్యపడుతుందోచక్కగా తెలియ జేస్తున్నవి.

### ఛాందోగ్యోపనిషత్తులోని ఉపాసనావిద్యలు

ఛాందోగ్యోపనిషత్తులోని ఆత్మోపాసనా విధానాలకి విద్యలు అని పేరు. ఇవి ఇంచుమించుగా 40కి పైగా ఉన్నాయి. వీటి లక్ష్యాలను ఈ విధంగా విభజించవచ్చు.

1. ఆత్మ విద్యను వీలైనంత సులభమైన ఉదాహరణలద్వారా నిరూపించటం
2. వ్యక్తిలోకాని, సమాజంలో కాని ఎక్కడ నైతికబలం ఉంటుందో అక్కడ సర్వవిధవికాసం ఉంటుంది అని ముఖ్యంగా ఆధ్యాత్మిక వికాసానికి నైతికవికాసం వెన్నెముకవంటిందని అనేక దృష్టాంతాలతో ప్రతిపాదించటం
3. ఆధ్యాత్మిక సాధన చేయాలనుకునే వ్యక్తి తన మనస్సును. బుద్ధిని, అహంకారాన్ని, వీటి సముదాయరూపమైన చిత్తమును నిత్యం శోధనం చేసుకోవాలి. దానికి అవసరమైన బోధనలను చక్కటి ఉపమానాలతో అందరికీ అర్ధమయ్యే రీతిలో

వివరించటం. ఈ శోధనప్రక్రియ సమాజంలో ప్రగతికాముకులందరికి అవసరమని చెప్పటం ఇవన్నీ ఈఉపనిషత్తు లక్ష్యాలు. ఈ లక్ష్యాలను నిర్దేశించటంతోపాటు ఈ విద్యలలో ప్రతివిద్యోపాసనకు ఒకప్రయోజనాన్ని కూడ జోడించి చెప్పటం ఇక్కడ మరొక విశేషం.

### 1. ఓంకారోపాసనము

పంచభూతములకు భూమి – భూమికి – నీరు – నీటికి ఓషధులు – ఓషధులకు –పురుషుడు– పురుషునకు వాక్కు – వాక్కుకు సామము – సామమునకు ఓంకారము సారములు.అందుచేత ఓంకారము సర్వసారము అని చెప్పబడుచున్నది.ఇలా ప్రపంచసారమే ఓంకారము. తదుపాసనమే సర్వజనశ్రేయోదాయకమని ప్రతి వ్యక్తి ఆత్మోత్కర్షకు సోపానమైన ఉపాసన విధానము వైపు సమాజమంతటినీ నడిపించే చక్కటిఉపాసనా విధానమిది.

### 2. సామోపాసనము

సా–ఆమ; సా–భూమి/అంతరిక్షము/సూర్యుని తెల్లని కాంతిఆమ–అగ్ని–వాయువు / సూర్యునిలోని నీలవర్ణము వీటి కలయికే సామము. అది ఉపాస్యము. అని ఈ విద్య సారము.

### 3. సమస్తసామోపాసనము

హా, హే, ఓ మొదలైన స్తోభాక్షరములతో కూడిన ఓంకారోపాసనము సమస్తసామోపాసనము అనబడుచున్నది. ఈ ఉపాసనము సకలశ్రేయోదాయకము.

### 4. ప్రత్యేక ఓంకారోపాసనము

మూడువేదములు లోకోపకారం కోసం ప్రజాపతిచేత సృష్టిచేయబడినవి. ఆమూడింటి నుండి భూః భువ; సువః అను మూడు వ్యాహృతులు పుట్టినవి. వీటి

సారమే ఓంకారము. కనుకఓంకారమును వేదసారముగా ఉపాసించుటయే ఈ ప్రత్యేక ఓంకారోపాసనము.

### 5. మధువిద్య / సూర్యోపాసనము

మధువు అనగా తేనె. తేనె ఏవిధంగా తియ్యగాఉండి అందరికీ సంతోషాన్ని ఇస్తుందో, సూర్యుడు సమస్తలోకాలకు చైతన్యాన్ని ఇచ్చి సంతోషపరుస్తాడు. ఆ సూర్యుని కిరణజాలము నుండి వేదములు పుట్టినవి. అందుచేత వేదమయుడైన ఆ సూర్యుని ఉపాసించుట సమస్తశ్రేయోదాయకము అని ఈ విద్య యొక్క సారము.

### 6. గాయత్ర్యుపాసనము

**"గానేన త్రాయతే ఇతి గాయత్రీ**, **"గాతారం త్రాయతే ఇతి గాయత్రీ** అని పలువిధముల గాయత్రీ నిర్వచనం చెప్పబడుచున్నది. అట్టి గాయత్ర్యుపాసనము ఈ చరాచరజగత్తులో నిండియున్న బ్రహ్మస్వరూపిణి అయిన జగజ్జనని ఉపాసించటమే. ఈ భూమి మనుజుల శరీరము, హృదయము, హృదయగత చైతన్య బ్రహ్మస్వరూపము, తదుపాసనమునకు మనము వినియోగించు ప్రపంచమును విస్తరింపచేయు వాక్సముదాయము అన్నియును గాయత్రియే. అట్టి గాయత్రీ ఉపాసనము సకలాభీష్ట ప్రదాయకము.

### 7. శాండిల్యవిద్య (సగుణబ్రహ్మోపాసనము)

శాండిల్యమహామునిచేత ప్రతిపాదింపబడినది ఈ విద్య. **"సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి** అనేది ఆ బ్రహ్మతత్త్వానికి ఒకసంకేత ప్రయోగము. తత్ - జ — తజ్జః తత్ - ల- తల్ల; తత్- అనితి - తదనితి" అని ఈ ప్రయోగమునకు విస్తారం.తజ్జమ్:తస్మాద్ బ్రాహ్మణో జాతమ్ తేజో అబన్నాది క్రమేణ సర్వమ్ అత: తజ్జమ్.తల్లమ్:తథా తేనైవ జననక్రమేణ ప్రతిలోమతయా తస్మిన్నేవ బ్రహ్మణి లీయతేతదాత్మతయా శిష్యతే ఇతి తల్లమ్.

తదనితి – తథా తస్మిన్నేవ స్థితికాలే అనితి ప్రాణితి చేష్టతే ఇతి. ఏవం బ్రహ్మాత్మతయాత్రిషు కాలేషు అవిశిష్టం తద్వ్యతిరేకేణాగ్రహణాత్! అతస్తదేవేదం జగత్. అనగా "తత్" శబ్దముచే సూచింపబడుచున్న ఆ పరబ్రహ్మము నుండియే ఈ జగత్తుఉద్భవించినది. అందే లయము చెందును మరియు దానిచేతనే రక్షింపబడుచున్నది. అందుచేత ఈ జగత్ సర్వాత్మనా ఆ పరబ్రహ్మస్వరూపమే అని దీని భావము. **"యతోవాఇమానిభూతానిజాయన్తే యతో జాతాని జీవన్తియత్ప్రత్యయన్త్యభి విశన్తి తద్విజిజ్ఞాసస్వ. తద్బ్రహ్మ"** అన్న తైత్తిరీయ వాక్యానికి దీనికి చక్కటి సంవాదంకనబడుతుంది. అట్టి ఆ పరబ్రహ్మమును యే యే నామరూపములతో ఉపాసింపవలెనని ఇష్టముకలదో ఆయా నామరూపములతో ఉపాసించవచ్చునని ఈ విద్యాసారము. 'ఇదియే యథా మాం ప్రపద్యన్తే' ఇత్యాది భగవద్గీతావాక్యమునకు సమానముగా తోచును. ఇక్కడ ఉపాసకులకు ఉపాసనాలక్ష్యము విషయంలో పూర్తి స్వేచ్ఛ ఆనాటి సమాజంలోఈయబడినదనువిషయము గ్రహించదగినది.

## 8. విశ్వకోశోపాసనము

విశ్వాన్ని ఒక కోశంగా (అంతరిక్షాన్ని – దాని ఉదరంగా; భూమిని – మూలంగా; విదిక్కులను కోణాలుగా;ద్యులోకమును ఆ కోశం యొక్క ప్రవేశవివరంగా; నాలుగుదిక్కులు దాని నాలుగు ప్రక్కలుగా భావించి భూః భువః సువ; అన్య వ్యాహృతులతోకలిపి ఉపాసనచేసినచో పుత్రసంపద, దీర్ఘాయుర్దాయము కలుగును.

## 9. ఆత్మయజ్ఞము (పురుషయజ్ఞము లేక ఆంగీరస విద్య)

మానవుడు తన జీవనమును యజ్ఞముగా స్వీకరించి. తన జీవనములోని సర్వకార్యకలాపములను యజ్ఞములోని సర్వవిధాంగములుగా గ్రహించి, తన మరణమే అవబృథస్నానముగ పరిగణించుటయే ఈ ఆత్మ యజ్ఞము లేక పురుష యజ్ఞము లేక ఆంగీరసవిద్య. సర్వకర్మ సన్న్యాసము చేసిన బ్రహ్మవేత్త ఏ యజ్ఞకర్మలను వేరుగాచేయవలసిన పనిలేదని తెలియపరచుటయే దీని ఉద్దేశ్యము.

మన ఉపాసనము/ఆకాశోపాసనము

కీర్తిని బ్రహ్మవర్చస్సును కోరుకొనువారు చేయవలసిన ఉపాసనమిది. మనస్సును, ఆకాశమును బ్రహ్మతత్త్వముగా భావించి చేయతగిన ఉపాసనమిది. ఈ ఉపాసనలోవాక్కు, ప్రాణము, చక్షుస్సు, శ్రోత్రము – బ్రహ్మమునకునాలుగు ఆధ్యాత్మపాదములుగా, అగ్ని, వాయువు, ఆదిత్యుడు, దిక్కులు ఆధిదైవికపాదములుగా చెప్పబడినవి. ఆదిత్యబ్రహ్మోపాసనము

ఆదిత్యుని బ్రహ్మముగా భావించి చేయు ఉపాసనమిది. నామరూపాది విశేషములులేని అసత్తు సృష్టికి పూర్వావస్థ. తరువాత అది సత్తుగా మారింది. ఆ సత్తునుంచి ఒక అండముజనించింది. ఒక సంవత్సర కాలములో ఆ అండము రెండుగా పగిలింది. అందు ఒకభాగము వెండికపాలము, రెండవభాగము బంగారుకపాలము అయినవి. వాటిలో క్రింది కపాలము భూమిగా, మీది కపాలము ద్యులోకముగా ఆవిర్భవించినవి.

ఆ అండములోని మావి గిరులుగా, ఆ అండపు సూక్ష్మ మైనపొరమేఘములుగా, మంచునదులుగా మధ్యలోని ద్రవపదార్థము సముద్రముగా మారినవి. ఆ అండము యొక్కగర్భము నుంచి పుట్టినవాడే ఆదిత్యుడు. ఈ ఆదిత్యుడే సద్రూపుడని, బ్రహ్మమనిభావించి ఉపాసించుటయే సర్వసుఖములకు మూలమని ఈ ఉవాసనాలక్ష్యము.

## 10. యజ్ఞవిద్య

ఈ ప్రకరణంలో యజ్ఞ ప్రక్రియ, హోత, ఉద్గాత, ఇతర బుత్త్విక్కులు చేసే వ్యాహృతులు, వాటిమహిమ తదితరవిషయములను విశదపరచి “యజ్ఞో వై విష్ణుః” అన్ననిరూపణమును చూపెను. ఎటువంటి దోషములేకుండా యజ్ఞములను నిర్వహించుట కూడ బ్రహ్మవిద్యకు సాధనమని తెలిపెను.

## 11. నామోపాసనము

ఇక్కడ నుండి భూమోపాసన వరకు గల ఉపాసనావిధానములన్నీ నారదమహర్షికి సనత్కుమారుడు ఉపదేశించినవియే.నామమును బ్రహ్మముగా భావించి ఉపాసించుటవలన సాధకునకు నామవిషయంలో సంపూర్ణస్వాతంత్ర్యము సిద్ధించును. వేద, వేదాంగములను అర్థసహితముగా పారాయణము చేయుటకూడ నామోపాసనమని అనబడుచున్నది.

## 12. వాగ్దేవతోపాసనము

ఇది నామోపాసనముకన్న పైస్థాయిలోనిది. వాక్కును బ్రహ్మముగా ఉపాసించుట,అందుచేత వాగ్దేవి అనుగ్రహము కలుగును. వాక్కుపై స్వాతంత్ర్యము ఏర్పడును.

## 13. మన ఉపాసనము

వాక్కును మించినది మనస్సు. ఇది సంకల్పవికల్పరూపమైనది. సమస్త శబ్ద, వాగ్వ్యాపారములకు మూలము మనస్సు. కనుక మనస్సును బ్రహ్మముగాఉపాసించుట చేత మనస్సు పై స్వాతంత్ర్యము ఏర్పడును.

## 14. సంకల్పోపాసనము

వివేకముతో కూడిన నిశ్చయబుద్ధికే సంకల్పమని పేరు. జగత్తులో సర్వకార్యములు సంకల్పజన్యములు. సర్వలౌకికవ్యవస్థలు సంకల్పఫలములు. సంకల్పమునుబ్రహ్మముగా ఉపాసించుట ఈ ఉపాసనలో ప్రధానలక్ష్యము. దీనివలన సకలకార్యములు సిద్ధించును.

## 15. చిత్తోపాసనము

చిత్తము సంకల్పబుద్ధి కన్న గొప్పది. ఇది వివేకరూపమైన జ్ఞానము. చిత్తమునుబ్రహ్మముగా భావించి ఉపాసించుట ఇది. ఈ ఉపాసనమువలన సర్వబాధానివృత్తి కలిగిమంచిలోకములు ప్రాప్తించును. ఆలోకములలో సాధకుడు స్వేచ్ఛానుసారం విహరించగలుగును.

## 16. ధ్యానోపాసనము

చిత్తముకన్న ధ్యానము గొప్పది. దేవతాదులను చిత్తమునందు నిలుపుకుని వారి స్వరూపమునందే మనస్సును లగ్నముచేయుటయే ధ్యానము. ధ్యానమును బ్రహ్మముగా భావించి ఉపాసించవలెను. అలా ఉపాసిస్తే సకలైశ్వర్యములు సిద్ధించును.

## 17. విజ్ఞానోపాసనము

ధ్యానముకన్న విశిష్టమైనది విజ్ఞానము. విజ్ఞానమనగా వేదశాస్త్రములన్నింటినీ క్షుణ్ణముగా అర్థ, తాత్పర్యములతో అధ్యయనము చేసి జీర్ణముచేసికొనుట. వేద,శాస్త్ర, పురాణ,కళాదుల విశేషజ్ఞానమే విజ్ఞానము. ఇట్టి విజ్ఞానమును బ్రహ్మముగా భావించి ఉపాసించవలెను. అందువలన సమస్తవ్యవహారములందు స్వాతంత్ర్యము కల్గును.

## 18. బలోపాసనము

మనము ఆహారమును భుజించుటవలన మన శరీరమునకు, తద్వారా మన మనస్సుకు కలుగు శక్తియే బలము. అట్టి బలమును బ్రహ్మముగా భావించి ఉపాసించుట. దీనివలన సకలకర్మలను ఆచరించుటకు అవకాశము, స్వాతంత్ర్యము కలుగును.

## 19. అన్నోపాసనము

అన్నము బలమునకు కూడా మూలము. అట్టి అన్నమును బ్రహ్మముగా భావించిఉపాసించుటయే ఇది. దీనివలన అన్నవిషయంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యములు లభించును.

## 20. అబుపాసనము

నీరు అన్నము కన్న గొప్పది. సమస్త సస్యములకు జలమే మూలము. అట్టి జలమును బ్రహ్మముగా భావించి ఉపాసింపవలెను.

## 21. తేజోపాసనము

జలమును మించినది తేజస్సు. ఇది కిరణరూపమున సమస్తవిశ్వములందు వ్యాపించియున్నది. ఇట్టి తేజస్సును బ్రహ్మముగా భావించి ఉపాసించుటయే ఇది. దీనివలన కాంతివంతములగు లోకములను సాధకుడు పొందును.

## 22. ఆకాశోపాసనము

ఆకాశము తేజస్సు కన్న గొప్పది. ఇది సమస్త చరాచరజగత్తుకు, నక్షత్ర, గ్రహాదులకు సకలలోకములకు ఆధారము. అట్టి ఆకాశమును బ్రహ్మముగా ఉపాసించుటయే ఈ ఆకాశోపాసనము

## 23. స్మరోపాసనము

విషయాలను జ్ఞప్తియందు ఉంచుకొను ఒక తీక్ష్ణమైన, సూక్ష్మమైన మనోవ్యాపారమునకు స్మరమని పేరు. ఆ స్మరమునే బ్రహ్మముగా భావించి ఉపాసించుటయే స్మరోపాసనము. దీనివలన స్మృతికి చెందిన స్వాతంత్ర్యము కలుగును.

## 24. అశోపాసనము

అశ అనగా కోరిక. ఆకాంక్ష. అభిలాష, వాంఛ, కామము, తృష్ణ ఇవన్నియు ఆశకుసంబంధించినవి. సమస్తజీవవ్యవహారములకు ఆశయే మూలము. అట్టి ఆశనే బ్రహ్మముగాభావించి ఉపాసించుట ఇది. దీనివలన సర్వాభీష్ట సిద్ధి కలుగును.

## 25. ప్రాణోపాసనము

ప్రాణమునకే ప్రజ్ఞాత్మ అని పేరు. అదియే జీవాత్మగా వ్యవహరింపబడుచున్న పరమాత్మప్రతిబింబము. అట్టి ప్రాణమునే బ్రహ్మముగా ఉపాసించుట. ఇదియే పరమోపాసనమని ఉపనిషత్తులు అక్కడక్కడ చెప్పుచున్నవి. ఈ విధముగా 15 విషయములను నారదుని ప్రశ్నలకు ఉత్తరరూపమున చెప్పుచూ. వచ్చినాడు సనత్కుమారుడు. కాని ఆ పైన విషయములను నారదుడు ప్రశ్నింపకనే చెప్పుటకు ఆరంభించెను.

## 26. భూమోపాసనము

సమస్త వ్యావహారిక, క్షణికానందములకన్న భిన్నమైనది నిర్హేతుకమైనదియునగు ఆనందమే భూమ. అది అన్ని ఆనందములకన్న గొప్పది. అదే సత్యము. అదే అమృతము. మిగిలిన లౌకికానందము లన్నియు అధారాధేయ సంబంధవిహితములైదో ఒక ఆధారమునందు ఉండును. కాని భూమ ఆధారాధేయసంబంధాతీతము. దానికి అదియే ఆధారము. అదియే ఆధేయము. అట్టి ఆనందమే బ్రహ్మము. నేను అనే భావాన్ని విడిచిపెట్టి సర్వమూ అత్మయే అన్న అనుభవాన్ని పొందినప్పుడు ఆత్మనే దర్శిస్తూ, ఆత్మనే ఆలకిస్తూ. ఆత్మనే తలచుకుంటూ, ఆత్మనే భావిస్తూ. ఆత్మయందే క్రీడిస్తూ, ఆత్మానందమును భూమని పొందినవాడు స్వరాట్ అగును. స్వయముగ ప్రకాశించువాడు అగును. చివరకు తత్త్వము ప్రకాశించును.

## 27. దహరోపాసనము

బ్రహ్మపురమని కీర్తింపబడే శరీరంలో పద్మకోశసన్నిభమైనది హృదయం. ఆ హృదయంలో పరమాత్మస్థానమైన స్థలమునకు దహరాకాశమని పేరు. ఈ దహరాకాశము మహాకాశమంత పెద్దది. మహాకాశమునందు ఎన్ని బ్రహ్మాండములు వేలాది సూర్య, చంద్ర, గ్రహనక్షత్రాదులతో కూడి ప్రకాశించుచున్నవో అవన్నియును ఈ దహరాకాశమునందు కూడా ప్రకాశించుచునేయున్నవి. అందుకు కారణము అనంతకోటిభువనకోశములన్నింటినీ తనలో ఉంచుకున్న పరమాత్మకు ఈ దహరాకాశము నివాసమై ఉండుటయే. అట్టిపరమాత్మను దహరకాశమునందు భావించుకుని ఉపాసించుటయే దహరోపాసనము.

## ఉపసంహారం

ఇలా ఎన్నో ఉపాసనావిధానములు సమస్తలోకకల్యాణార్థమై ఈ ఉపనిషత్తులో ఉపదేశింపబడ్డాయి. స్థూలంగాచూస్తే ఉపనిషత్తులన్నీ ముముక్షువులకు బ్రహ్మవిద్యను బోధించేందుకు అవతరించినవే. అయితే ఇట్టి ఈ ఉపనిషత్తులలో తమ ప్రాక్తనజన్మ సంస్కారవిశేషములచేత ముముక్షువులుగా మారిన మహనీయులకు బ్రహ్మవిద్యను బోధించేందుకు అవతరించినవి కొన్ని ఉపనిషత్తులు. అయితే ఈ ఉపనిషత్తు మాత్రముఆయా ఉపాసనా విధానముల ద్వారా పూర్వవాసనారహితులైన వారు కూడ ముముక్షువులుకావచ్చును అని తదర్థమై అనేకోపాయములను బోధించినది. ఈ ఉపనిషత్తులోని చివరివాక్యాలను పరిశీలిస్తే ఈ ఉపనిషత్తు సమాజం గురించి ఎటువంటి లక్ష్యము కలిగిఉన్నదో తెలుస్తుంది.

**"తద్దైతద్బ్రహ్మ** ప్రజాపతయ ఉవాచ! ప్రజాపతిర్మనవే. మను: ప్రజాభ్య:! ఆచార్యకులాత్వేదమధీత్యయథావిధానం గురోః కర్మాతిశేషేణ అభిసమావృత్య కుటుమ్బే శుచౌ దేశేస్వాధ్యాయమధీయాన: ధార్మికాన్ విధదాత్మని పుత్రాన్ శిష్యాంశ్చ

ధర్మయుక్తాన్ విదధత్) సర్వేన్ద్రియాణి ప్రతిష్ఠాప్యసింసన్ సర్వభూతాని అన్యత్ర తీర్థేభ్య: స ఖలు ఏవం వర్తయన్యవదాయుషం బ్రహ్మలోకమభిసమ్పద్యతే నచ పునరావర్తతే నచ పునరావర్తతే।

**భావము:**

ఈ ఉపనిషద్విద్యను బ్రహ్మప్రజాపతికి ఉపదేశించెను. ప్రజాపతి మనువుకు ఉపదేశించెను. మను సమస్తప్రజలకు ఉపదేశించెను. ఆ మనువు ఉపదేశాను సారము ఆత్మోత్కర్షను కోరుకొనువారు అందరూ గురుకులమునందు వేదమును అభ్యసింపవలెను.

విధిపూర్వకముగా గురువు అనుగ్రహముతో జ్ఞానమును సంపాదించి. సమావర్తనముతరువాత గృహస్థాశ్రమమును స్వీకరింపవలెను. సర్వవిధముల శుచియగు స్థానమందు వసించుచు స్వధ్యాయమును కొనసాగించవలెను. తన పుత్రులను, శిష్యులను తగిన ఉపదేశములతో ధర్మమార్గవర్తనులుగా తీర్చిదిద్దవలెను. ఇంద్రియనిగ్రహము కలిగి ఉండవలెను. లోకములోని ఏ జీవులను హింసించరాదు. తీర్థవాసము చేయవలెను.యావజ్జీవం ఎవరైతే ఈ విధంగా ఆచరిస్తారో వారు అంతకాలమున బ్రహ్మలోకమును పొంది పునర్జన్మ రహితమైన మోక్షమును సాధించగలరు. అని దీని భావము. కనుక గురుకులంలో వేదాభ్యాసము, గృహస్థాశ్రమ స్వీకారము, స్వాధ్యాయము, స్వసంతతికి ధర్మోపదేశము, ఇంద్రియ నిగ్రహము, అహింస, తీర్థసేవనము ఇవన్నీ ఆజీవనము ఆచరించుటయును మోక్షసిద్ధిదాయకమని సమస్త జనులకు చేయబడిన ఈ ఉపదేశము సర్వదా స్మరణీయము. ఆచరణీయము, ఆదరణీయము కూడా.

**స్వస్తి**

# ఛాందోగ్యోపనిషత్

## అథ ఛాందోగ్యోపనిషత్ ప్రారంభః

ఓం ఆప్యాయంతు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో
బలమింద్రియాణి చ సర్వాణి. సర్వం బ్రహ్మౌపనిషదం మాహం బ్రహ్మ
నిరాకుర్యాం మా మా బ్రహ్మ నిరాకరోదనిరాకరణమస్త్వనిరాకరణం మేఽస్తు.
తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయి సంతు తే మయి సంతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## ప్రథమోఽధ్యాయః

ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత.
ఓమితి హ్యుద్గాయతి తస్యోపవ్యాఖ్యానమ్ ॥ ॥ 1.1.1 ॥

ఏషాం భూతానాం పృథివీ రసః పృథివ్యా అపో రసః.
అపామోషధయో రస ఓషధీనాం పురుషో రసః పురుషస్య
వాగ్రసో వాచ ఋగ్రస ఋచః సామ రసః సామ్న ఉద్గీథో రసః ॥ ॥ 1.1.2 ॥

స ఏష రసానాగ్ంరసతమః పరమః పరార్ధ్యోఽష్టమో యదుద్గీథః ॥ ॥ 1.1.3 ॥

కతమా కతమర్క్కతమత్కతమత్సామ కతమః
కతమ ఉద్గీథ ఇతి విమృష్టం భవతి ॥ ॥ 1.1.4 ॥

వాగేవర్క్ప్రాణః సామోమిత్యేతదక్షరముద్గీథః.
తద్వా ఏతన్మిథునం యద్వాక్చ ప్రాణశ్చర్క్చ సామ చ ॥ ॥ 1.1.5 ॥

తదేతన్మిథునమోమిత్యేతస్మిన్నక్షరే సగ్ంసృజ్యతే యదా వై
మిథునౌ సమాగచ్ఛత ఆపయతో వై తావన్యోన్యస్య కామమ్ ॥ ॥ 1.1.6 ॥

ఆపయితా హ వై కామానాం భవతి య ఏతదేవం
విద్వానక్షరముద్గీథముపాస్తే ॥ ॥ 1.1.7 ॥

తద్వా ఏతదనుజ్ఞాక్షరం యద్ధి కించానుజానాత్యోమిత్యేవ
తదాహైషో ఏవ సమృద్ధిర్యదనుజ్ఞా సమర్ధయితా హ వై
కామానాం భవతి య ఏతదేవం విద్వానక్షరముద్గీథముపాస్తే॥ ॥ 1.1.8 ॥

తేనేయం త్రయీ విద్యా వర్తతే ఓమిత్యాశ్రావయత్యోమితి
శంసత్యోమిత్యుద్గాయత్యేతస్యైవాక్షరస్యాపచిత్యై మహిమ్నా రసేన ॥ ॥ 1.1.9 ॥

తేనోభౌ కురుతో యశ్చైతదేవం వేద యశ్చ న వేద.
నానా తు విద్యా చావిద్యా చ యదేవ విద్యయా కరోతి
శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతీతి
ఖల్వేతస్యైవాక్షరస్యోపవ్యాఖ్యానం భవతి ॥ ॥ 1.1.10 ॥

**ఇతి ప్రథమాధ్యాయే ప్రథమః ఖండః**

దేవాసురా హ వై యత్ర సంయేతిరే ఉభయే ప్రాజాపత్యాస్తద్ధ
దేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిభవిష్యామ ఇతి ॥ ॥ 1.2.1 ॥

తే హ నాసిక్యం ప్రాణముద్గీథముపాసాంచక్రిరే
తగ్ం హాసురాః పాప్మనా వివిధుస్తస్మాత్తేనోభయం జిఘ్రతి
సురభి చ దుర్గంధి చ పాప్మనా హ్యేష విద్ధః ॥ ॥ 1.2.2 ॥

అథ హ వాచముద్గీథముపాసాంచక్రిరే తాగ్ంహాసురాః
పాప్మనా వివిధుస్తస్మాత్తయోభయం వదతి సత్యం
చానృతం చ పాప్మనా హ్యేషా విద్ధా ॥ ॥ 1.2.3 ॥

అథ హ చక్షురుద్గీథముపాసాంచక్రిరే తద్ధాసురాః
పాప్మనా వివిధుస్తస్మాత్తేనోభయం పశ్యతి దర్శనీయం
చాదర్శనీయం చ పాప్మనా హ్యేతద్విద్ధమ్ ॥ ॥ 1.2.4 ॥

అథ హ శ్రోత్రముద్గీథముపాసాంచక్రిరే తద్ధాసురాః
పాప్మనా వివిధుస్తస్మాత్తేనోభయగ్ంశృణోతి శ్రవణీయం
చాశ్రవణీయం చ పాప్మనా హ్యేతద్విద్ధమ్ ॥ ॥ 1.2.5 ॥

అథ హ మన ఉద్గీథముపాసాంచక్రిరే తద్ధాసురాః
పాప్మనా వివిధుస్తస్మాత్తేనోభయగ్ం సంకల్పతే సంకల్పనీయం
**చాసంకల్పనీయం** చ పాప్మనా హ్యేతద్విద్ధమ్ ॥ ॥ 1.2.6 ॥
పాఠభేధః (సంకల్పయతే ఇతి)

అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణ
స్తముద్గీథముపాసాంచక్రిరే తగ్ంహాసురా ఋత్వా
విదధ్వంసుర్యథాఽశ్మానమాఖణమృత్వా విధ్వగ్ంసేత ॥ ॥ 1.2.7 ॥

ఏవం యథాశ్మానమాఖణమృత్వా విధ్వగ్ంసత ఏవగ్ం
హైవ స విధ్వంసతే య ఏవంవిది పాపం కామయతే
యశ్చైనమభిదాసతి స ఏషోఽశ్మాఖణః ॥ ॥ 1.2.8 ॥

నైవైతేన సురభి న దుర్గంధి విజానాత్యపహతపాప్మా హ్యేష
తేన యదశ్నాతి యత్పిబతి తేనేతరాన్ప్రాణానవతి ఏతము
ఏవాంతతోఽవిత్త్వోత్క్రామతి వ్యాదదాత్యేవాంతత ఇతి ॥ ॥ 1.2.9 ॥

తం హాంగిరా ఉద్గీథముపాసాంచక్ర ఏతము ఏవాంగిరసం
మన్యంతేఽఙ్గానాం యద్రసః ॥ ॥ 1.2.10 ॥

తేన తంహ బృహస్పతిరుద్గీథముపాసాంచక్ర ఏతము ఏవ
బృహస్పతిం మన్యంతే వాగ్ఘి బృహతీ తస్యా ఏష పతిః ॥ ॥ 1.2.11 ॥

తేన తం హాయాస్య ఉద్గీథముపాసాంచక్ర ఏతము
ఏవాయాస్యం మన్యంత ఆస్యాద్యదయతే ॥ ॥ 1.2.12 ॥

తేన తం హ బకో దాల్భ్యో విదాంచకార. స హ నైమిశీయానా
ముద్గాతా బభూవ స హ స్మైభ్యః కామానాగాయతి ॥ ॥ 1.2.13 ॥

ఆగాతా హ వై కామానాం భవతి య ఏతదేవం
విద్వానక్షరముద్గీథముపాస్త ఇత్యధ్యాత్మమ్ ॥ ॥ 1.2.14 ॥

**ఇతి ప్రథమాధ్యాయే ద్వితీయః ఖండః**

అథాధిదైవతం య ఏవాసౌ తపతి
తముద్గీథముపాసీతోద్యన్వా ఏష ప్రజాభ్య ఉద్గాయతి.
ఉద్యంస్తమో భయమపహంత్యపహంతా హ వై భయస్య
తమసో భవతి య ఏవం వేద ॥ ॥ 1.3.1 ॥

సమాన ఉ ఏవాయం చాసౌ చోష్ణోఽయముష్ణోఽసౌ
స్వర ఇతీమమాచక్షతే స్వర ఇతి ప్రత్యాస్వర ఇత్యముం
తస్మాద్వా ఏతమిమమముం చోద్గీథముపాసీత ॥ ॥ 1.3.2 ॥

అథ ఖలు వ్యానమేవోద్గీథముపాసీత యద్వై ప్రాణితి
స ప్రాణో యదపానితి సోఽపానః.
అథ యః ప్రాణాపానయోః సంధిః స వ్యానో యో వ్యానః సా వాక్.
తస్మాదప్రాణన్ననపానన్వాచమభివ్యాహరతి ॥ ॥ 1.3.3 ॥

యా వాక్సర్క్సాస్మాదప్రాణన్ననపానన్నృచమభివ్యాహరతి
యర్కత్సామ తస్మాదప్రాణన్ననపానన్సామ గాయతి
యత్సామ స ఉద్గీథస్తస్మాదప్రాణన్ననపానన్నుద్గాయతి ॥ ॥ 1.3.4 ॥

అతో యాన్యన్యాని వీర్యవంతి కర్మాణి యథాగ్నేర్మంథనమాజేః
సరణం దృఢస్య ధనుష ఆయమనమప్రాణన్ననపానగ్ం స్తాని
కరోత్యేతస్య హేతోర్వ్యానమేవోద్గీథముపాసీత ॥ ॥ 1.3.5 ॥

అథ ఖలూద్గీథాక్షరాణ్యుపాసీతోద్గీథ ఇతి
ప్రాణ ఏవోత్ప్రాణేన హ్యుత్తిష్ఠతి వాగ్గీర్వాచో హ
గిర ఇత్యాచక్షతేఽన్నం థమన్నే హీదగ్ంసర్వగ్ంస్థితమ్ ॥ ॥ 1.3.6 ॥

ద్యౌరేవోదంతరిక్షం గీః పృథివీ థమాదిత్య
ఏవోద్వాయుర్గీరగ్నిస్థగ్ం సామవేద ఏవోద్యజుర్వేదో
గీరృగ్వేదస్థం దుగ్ధేఽస్మై వాగ్దోహం యో వాచో
దోహోఽన్నవానన్నాదో భవతి య ఏతాన్యేవం
విద్వానుద్గీథాక్షరాణ్యుపాస్త ఉద్గీథ ఇతి ॥ ॥ 1.3.7 ॥

అథ ఖల్వాశీఃసమృద్ధిరుపసరణానీత్యుపాసీత
యేన సామ్నా స్తోష్యన్స్యాత్తత్సామోపధావేత్ ॥ ॥ 1.3.8 ॥

యస్యామృచి తామృచం యదార్షేయం తమృషిం యాం
దేవతామభిష్టోష్యన్స్యాత్తాం దేవతాముపధావేత్ ॥ ॥ 1.3.9 ॥

యేన చ్ఛందసా స్తోష్యన్స్యాత్తచ్ఛంద ఉపధావేద్యేన
స్తోమేన స్తోష్యమాణః స్యాత్తగ్ం స్తోమముపధావేత్ ॥ ॥ 1.3.10 ॥

యాం దిశమభిష్టోష్యన్స్యాత్తాం దిశముపధావేత్ ॥ ॥ 1.3.11 ॥

ఆత్మానమంతత ఉపసృత్య స్తువీత కామం
ధ్యాయన్నప్రమత్తోఽభ్యాశో హ యదస్మై స కామః సమృధ్యేత
యత్కామః స్తువీతేతి యత్కామః స్తువీతేతి ॥ ॥ 1.3.12 ॥

**ఇతి ప్రథమాధ్యాయే తృతీయః ఖండః**

మిత్యేతదక్షరముద్గీథముపాసీతోమితి హ్యుద్గాయతి తస్యోపవ్యాఖ్యానమ్ ॥ ॥ 1.4.1 ॥

దేవా వై మృత్యోర్బిభ్యతస్త్రయీం విద్యాం ప్రావిశగ్ంస్తే
ఛందోభిరచ్ఛాదయన్యదేభిరచ్ఛాదయంగ్ం స్తచ్ఛందసాం ఛందస్త్వమ్ ॥ ॥ 1.4.2 ॥

తాను తత్ర మృత్యుర్యథా మత్స్యముదకే పరిపశ్యేదేవం
పర్యపశ్యదృచి సామ్ని యజుషి. తే ను విదిత్వోర్ధ్వా ఋచః
సామ్నో యజుషః స్వరమేవ ప్రావిశన్ ॥ ॥ 1.4.3 ॥

యదా వా ఋచమాప్నోత్యోమిత్యేవాతిస్వరత్యేవసామైవం
యజురేష ఉ స్వరో యదేతదక్షరమేతదమృతమభయం
తత్ప్రవిశ్య దేవా అమృతా అభయా అభవన్ ॥ ॥ 1.4.4 ॥

స య ఏతదేవం విద్వానక్షరం ప్రణౌత్యేతదేవాక్షరం స్వరమమృతమభయం
ప్రవిశతి తత్ప్రవిశ్య యదమృతా దేవాస్తదమృతో భవతి ॥ ॥ 1.4.5 ॥

**ఇతి ప్రథమాధ్యాయే చతుర్థః ఖండః**

అథ ఖలు య ఉద్గీథః స ప్రణవో యః ప్రణవః స ఉద్గీథ
ఇత్యసౌ వా ఆదిత్య ఉద్గీథ ఏష ప్రణవ ఓమితి హ్యేష స్వరన్నేతి ॥ ॥ 1.5.1 ॥

ఏతము ఏవాహమభ్యగాసిషం తస్మాన్మమ త్వమేకోఽసీతి
హ కౌషీతకిః పుత్రమువాచ రశ్మీగ్ంస్త్వం పర్యావర్తయాద్బహవో
వై తే భవిష్యంతీత్యధిదైవతమ్ ॥ ॥ 1.5.2 ॥

అథాధ్యాత్మం య ఏవాయం ముఖ్యః
ప్రాణస్తముద్గీథముపాసీతోమితి హ్యేష స్వరన్నేతి ॥ ॥ 1.5.3 ॥

ఏతము ఏవాహమభ్యగాసిషం తస్మాన్మమ త్వమేకోఽసీతి హ
కౌషీతకిః పుత్రమువాచ ప్రాణాగ్ంస్త్వం
భూమానమభిగాయతాద్బహవో వై మే భవిష్యంతీతి ॥ ॥ 1.5.4 ॥

అథ ఖలు య ఉద్గీథః స ప్రణవో యః ప్రణవః
స ఉద్గీథ ఇతి హోతృషదనాద్ధైవాపి
దురుద్గీథమనుసమాహరతీత్యనుసమాహరతీతి ॥ ॥ 1.5.5 ॥

**ఇతి ప్రథమాధ్యాయే పంచమః ఖండః**

ఇయమేవర్గగ్నిః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢగ్ం సామ
తస్మాదృచ్యధ్యూఢగ్ం సామ గీయత ఇయమేవ సాగ్నిరమస్తత్సామ ॥ ॥ 1.6.1 ॥

అంతరిక్షమేవర్వాయుః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢంగ్ం సామ
తస్మాదృచ్యధ్యూఢగ్ం సామ గీయతేఽన్తరిక్షమేవ సా వాయురమస్తత్సామ॥ ॥ 1.6.2 ॥

ద్యౌరేవర్గాదిత్యః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢగ్ం సామ
తస్మాదృచ్యధ్యూఢగ్ంసామ గీయతే ద్యౌరేవ సాదిత్యోఽమస్తత్సామ ॥ ॥ 1.6.3 ॥

నక్షత్రాణ్యేవర్క్చంద్రమాః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢంగ్ం
సామ తస్మాదృచ్యధ్యూఢంగ్ం సామ గీయతే నక్షత్రాణ్యేవ సా
చంద్రమా అమస్తత్సామ ॥ ॥ 1.6.4 ॥

అథ యదేతదాదిత్యస్య శుక్లం భాః సైవర్గథ యన్నీలం పరః
కృష్ణం తత్సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢం సామ
తస్మాదృచ్యధ్యూఢ సామం గీయతే ॥ ॥ 1.6.5 ॥

అథ యదేవైతదాదిత్యస్య శుక్లం భాః సైవ
సాథ యన్నీలం పరః కృష్ణం తదమస్తత్సామాథ
య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే
హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆప్రణస్వాత్సర్వ ఏవ సువర్ణః ॥ ॥ 1.6.6 ॥

తస్య యథా కప్యాసం పుండరీకమేవమక్షిణీ
తస్యోదితి నామ స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత
ఉదేతి హ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద ॥ ॥ 1.6.7 ॥

తస్యర్క్చ సామ చ గేష్ణౌ తస్మాదుద్గీథస్తస్మాత్త్వేవోద్గాతైతస్య
హి గాతా స ఏష యే చాముష్మాత్పరాంచో లోకాస్తేషాం
చేష్టే దేవకామానాం చేత్యధిదైవతమ్ ॥ ॥ 1.6.8 ॥

**ఇతి ప్రథమాధ్యాయే షష్ఠః ఖండః**

అథాధ్యాత్మం వాగేవర్క్ప్రాణః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢమ్
సామ తస్మాదృచ్యధ్యూఢం సామ గీయతే.
వాగేవ సా ప్రాణోఽమస్తత్సామ ॥ ॥ 1.7.1 ॥

చక్షురేవర్గాత్మా సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢంసామ
తస్మాదృచ్యధ్యూఢంసామ గీయతే.
చక్షురేవ సాఽఽత్మాఽమస్తత్సామ ॥ ॥ 1.7.2 ॥

శ్రోత్రమేవర్ఙ్మనః సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢంసామ
తస్మాదృచ్యధ్యూఢంసామ గీయతే.
శ్రోత్రమేవ సా మనోఽమస్తత్సామ ॥ ॥ 1.7.3 ॥

అథ యదేతదక్ష్ణః శుక్లం భాః సైవర్గథ యన్నీలం పరః
కృష్ణం తత్సామ తదేతదేతస్యామృచ్యధ్యూఢం సామ
తస్మాదృచ్యధ్యూఢసామ గీయతే. అథ యదేవైతదక్ష్ణః శుక్లం
భాః సైవ సాథ యన్నీలం పరః కృష్ణం తదమస్తత్సామ ॥ ॥ 1.7.4 ॥

అథ య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యతే సైవర్క్తత్సామ
తదుక్థం తద్యజుస్తద్బ్రహ్మ తస్యైతస్య తదేవ రూపం యదముష్య రూపం
యావముష్య గేష్ణౌ తౌ గేష్ణౌ యన్నామ తన్నామ ॥ ॥ 1.7.5 ॥

స ఏష యే చైతస్మాదర్వాంచో లోకాస్తేషాం చేష్టే
మనుష్యకామానాం చేతి తద్య ఇమే వీణాయాం
గాయంత్యేతం తే గాయంతి తస్మాత్తే ధనసనయః ॥ ॥ 1.7.6 ॥

అథ య ఏతదేవం విద్వాన్సామ గాయత్యుభౌ స గాయతి
సోఽమునైవ స ఏష చాముష్మాత్పరాంచో
లోకాస్తాంశ్చాప్నోతి దేవకామాంశ్చ ॥ ॥ 1.7.7 ॥

అథానేనైవ యే చైతస్మాదర్వాంచో లోకాస్తాంశ్చాప్నోతి
మనుష్యకామాంశ్చ తస్మాదు హైవంవిదుద్గాతా బ్రూయాత్ ॥ ॥ 1.7.8 ॥

కం తే కామమాగాయానీత్యేష హ్యేవ కామాగానస్యేష్టే య
ఏవం విద్వాన్సామ గాయతి సామ గాయతి ॥ ॥ 1.7.9 ॥

### ఇతి ప్రథమాధ్యాయే సప్తమః ఖండః

త్రయో హోద్గీథే కుశలా బభూవుః శిలకః శాలావత్యశ్చైకితాయనో
దాల్భ్యః ప్రవాహణో జైవలిరితి తే హోచురుద్గీథే
వై కుశలాః స్మో హంతోద్గీథే కథాం వదామ ఇతి ॥ ॥ 1.8.1 ॥

తథేతి హ సముపవివిశుః స హ **ప్రావహణో** జైవలిరువాచ
భగవంతావగ్రే వదతాం బ్రాహ్మణయోర్వదతోర్వాచం శ్రోష్యామీతి ॥ ॥ 1.8.2 ॥
పాఠభేధః (ప్రవాహణో)

స హ శిలకః శాలావత్యశ్చైకితాయనం దాల్భ్యమువాచ
హంత త్వా పృచ్ఛానీతి పృచ్ఛేతి హోవాచ ॥ ॥ 1.8.3 ॥

కా సామ్నో గతిరితి స్వర ఇతి హోవాచ స్వరస్య కా
గతిరితి ప్రాణ ఇతి హోవాచ ప్రాణస్య కా
గతిరిత్యన్నమితి హోవాచాన్నస్య కా గతిరిత్యాప ఇతి హోవాచ ॥ ॥ 1.8.4 ॥

అపాం కా గతిరిత్యసౌ లోక ఇతి హోవాచాముష్య లోకస్య
కా గతిరితి న స్వర్గం లోకమితి నయేదితి హోవాచ స్వర్గం
వయం లోకం సామాభిసంస్థాపయామః స్వర్గ సంస్తావం హి సామేతి ॥ ॥ 1.8.5 ॥

తం హ శిలకః శాలావత్యశ్చైకితాయనం
దాల్భ్యమువాచాప్రతిష్ఠితం వై కిల తే దాల్భ్య సామ
యస్త్వేతర్హి బ్రూయాన్మూర్ధా తే విపతిష్యతీతి మూర్ధా తే విపతేదితి ॥ ॥ 1.8.6 ॥

హంతాహమేతద్భగవతో వేదానీతి విద్ధీతి హోవాచాముష్య లోకస్య కా
గతిరిత్యయం లోక ఇతి హోవాచాస్య లోకస్య కా గతిరితి న ప్రతిష్ఠాం
లోకమితి నయేదితి హోవాచ ప్రతిష్ఠాం వయం లోకం
సామాభి సంస్థాపయామః ప్రతిష్ఠాసస్తావహి సామేతి ॥ ॥ 1.8.7 ॥

తం హ ప్రవాహణో జైవలిరువాచాంతవద్వై కిల తే శాలావత్య
సామ యస్త్వేతర్హి బ్రూయాన్మూర్ధా తే విపతిష్యతీతి మూర్ధా తే
విపతేదితి హంతాహమేతద్భగవతో వేదానీతి విద్ధీతి హోవాచ ॥ ॥ 1.8.8 ॥

**ఇతి ప్రథమాధ్యాయే అష్టమః ఖండః**

అస్య లోకస్య కా గతిరిత్యాకాశ ఇతి హోవాచ సర్వాణి హ
వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంత ఆకాశం ప్రత్యస్తం
యంత్యాకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణమ్ ॥ ॥ 1.9.1 ॥

స ఏష పరోవరీయానుద్గీథః స ఏషోఽనంతః పరోవరీయో
హాస్య భవతి పరోవరీయసో హ లోకాంజయతి
య ఏతదేవం విద్వాన్పరోవరీయాం సముద్గీథముపాస్తే ॥ ॥ 1.9.2 ॥

తం హైతమతిధన్వా శౌనక ఉదరశాండిల్యాయోక్త్వోవాచ
యావత్త ఏనం ప్రజాయాముద్గీథం వేదిష్యంతే పరోవరీయో
హైభ్యస్తావదస్మిల్లోకే జీవనం భవిష్యతి ॥ ॥ 1.9.3 ॥

తథాముష్మిల్లోకే లోక ఇతి స య ఏతమేవం విద్వానుపాస్తే
పరోవరీయ ఏవ హాస్యాస్మిన్ ల్లోకే జీవనం భవతి
తథాముష్మిన్ ల్లోకే లోక ఇతి లోకే లోక ఇతి ॥ ॥ 1.9.4 ॥

**ఇతి ప్రథమాధ్యాయే నవమః ఖండః**

మటచీహతేషు కురుష్వాటిక్యా సహ జాయయోషస్తిర్హ
చాక్రాయణ ఇభ్యగ్రామే ప్రద్రాణక ఉవాస ॥ ॥ 1.10.1 ॥

స హేభ్యం కుల్మాషాన్ఖాదంతం బిభిక్షే తం హోవాచ.
నేతోఽన్యే విద్యంతే యచ్చ యే మ ఇమ ఉపనిహితా ఇతి ॥ ॥ 1.10.2 ॥

ఏతేషాం మే దేహీతి హోవాచ తానస్మై ప్రదదౌ
హంతానుపానమిత్యుచ్ఛిష్టం వై మే పీతంస్యాదితి హోవాచ ॥ ॥ 1.10.3 ॥

న స్విదేతేఽప్యుచ్ఛిష్టా ఇతి న వా అజీవిష్యమిమానఖాదన్నితి
హోవాచ కామో మ **ఉదపా**నమితి ॥ ॥ 1.10.4 ॥
పాఠభేదః – (ఉదక)

స హ ఖాదిత్వాతిశేషాంజాయాయా ఆజహార సాగ్ర ఏవ
సుభిక్షా బభూవ తాన్ప్రతిగృహ్య నిదధౌ ॥ ॥ 1.10.5 ॥

స హ ప్రాతః సంజిహాన ఉవాచ యద్బతాన్నస్య లభేమహి లభేమహి
ధనమాత్రాం రాజాసౌ యక్ష్యతే స మా సర్వైరార్త్విజ్యైర్వృణీతేతి ॥ ॥ 1.10.6 ॥

తం జాయోవాచ హంత పత ఇమ ఏవ కుల్మాషా ఇతి
తాన్ఖాదిత్వాముం యజ్ఞం వితతమేయాయ ॥ ॥ 1.10.7 ॥

తత్రోద్గాతౄనాస్తావే స్తోష్యమాణానుపోపవివేశ
స హ ప్రస్తోతారమువాచ ॥ ॥ 1.10.8 ॥

ప్రస్తోతర్యా దేవతా ప్రస్తావమన్వాయత్తా తాం
చేదవిద్వాన్ప్రస్తోష్యసి మూర్ధా తే విపతిష్యతీతి ॥ ॥ 1.10.9 ॥

ఏవమేవోద్గాతారమువాచోద్గాతర్యా దేవతోద్గీథమన్వాయత్తా
తాం చేదవిద్వానుద్గాస్యసి మూర్ధా తే విపతిష్యతీతి ॥ ॥ 1.10.10 ॥

ఏవమేవ ప్రతిహర్తారమువాచ ప్రతిహర్తర్యా దేవతా
ప్రతిహారమన్వాయత్తా తాం చేదవిద్వాన్ప్రతిహరిష్యసి మూర్ధా తే
విపతిష్యతీతి తే హ సమారతాస్తూష్ణీమాసాంచక్రిరే ॥ ॥ 1.10.11 ॥

**ఇతి ప్రథమాధ్యాయే దశమః ఖండః**

అథ హైనం యజమాన ఉవాచ భగవంతం వా అహం
వివిదిషాణీత్యుషస్తిరస్మి చాక్రాయణ ఇతి హోవాచ ॥ ॥ 1.11.1 ॥

స హోవాచ భగవంతం వా అహమేభిః సర్వైరార్త్విజ్యైః
పర్యైషిషం భగవతో వా అహమవిత్త్వాన్యానవృషి ॥ ॥ 1.11.2 ॥

భగవాంస్త్వేవ మే సర్వైరార్త్విజ్యైరితి తథేత్యథ
తర్హ్యేత ఏవ సమతిసృష్టాః స్తువతాం యావత్త్వేభ్యో ధనం
దద్యాస్తావన్మమ దద్యా ఇతి తథేతి హ యజమాన ఉవాచ ॥ ॥ 1.11.3 ॥

అథ హైనం ప్రస్తోతోపససాద ప్రస్తోతర్యా దేవతా
ప్రస్తావమన్వాయత్తా తాం చేదవిద్వాన్ప్రస్తోష్యసి మూర్ధా తే
విపతిష్యతీతి మా భగవానవోచత్కతమా సా దేవతేతి ॥ ॥ 1.11.4 ॥

ప్రాణ ఇతి హోవాచ సర్వాణి హ వా ఇమాని భూతాని
ప్రాణమేవాభిసంవిశంతి ప్రాణమభ్యుజ్జిహతే సైషా దేవతా
ప్రస్తావమన్వాయత్తా తాం చేదవిద్వాన్ప్రాస్తోష్యో
మూర్ధా తే వ్యపతిష్యత్తథోక్తస్య మయేతి ॥ ॥ 1.11.5 ॥

అథ హైనముద్గాతోపససాదోద్గాతర్యా దేవతోద్గీథమన్వాయత్తా
తాం చేదవిద్వానుద్గాస్యసి మూర్ధా తే విపతిష్యతీతి
మా భగవానవోచత్కతమా సా దేవతేతి ॥ ॥ 1.11.6 ॥

ఆదిత్య ఇతి హోవాచ సర్వాణి హ వా ఇమాని
భూతాన్యాదిత్యముచ్చైః సంతం గాయంతి సైషా
దేవతోద్గీథమన్వాయత్తా తాం చేదవిద్వానుదగాస్యో
మూర్ధా తే వ్యపతిష్యత్తథోక్తస్య మయేతి ॥ ॥ 1.11.7 ॥

అథ హైనం ప్రతిహర్తోపససాద ప్రతిహర్తర్యా దేవతా
ప్రతిహారమన్వాయత్తా తాం చేదవిద్వాన్ప్రతిహరిష్యసి
మూర్ధా తే విపతిష్యతీతి మా భగవానవోచత్కతమా సా దేవతేతి ॥ ॥ 1.11.8 ॥

అన్నమితి హోవాచ సర్వాణి హ వా ఇమాని భూతన్యన్నమేవ
ప్రతిహరమాణాని జీవంతి సైషా దేవతా ప్రతిహారమన్వాయత్తా
తాం చేదవిద్వాన్ప్రత్యహరిష్యో మూర్ధా తే వ్యపతిష్యత్తథోక్తస్య
మయేతి తథోక్తస్య మయేతి ॥ ॥ 1.11.9 ॥

**ఇతి ప్రథమాధ్యాయే ఏకాదశః ఖండః**

అథాతః శౌవ ఉద్గీథస్తద్ధ బకో దాల్భ్యో గ్లావో వా
మైత్రేయః స్వాధ్యాయముద్వవ్రాజ ॥ ॥ 1.12.1 ॥

తస్మై శ్వా శ్వేతః ప్రాదుర్బభూవ తమన్యే శ్వాన
ఉపసమేత్యోచురన్నం నో భగవానాగాయత్వశనాయామవా ఇతి ॥ ॥ 1.12.2 ॥

తాన్హోవాచేహైవ మా ప్రాతరుపసమీయాతేతి తద్ధ బకో దాల్భ్యో
గ్లావో వా మైత్రేయః ప్రతిపాలయాంచకార ॥ ॥ 1.12.3 ॥

తే హ యథైవేదం బహిష్పవమానేన స్తోష్యమాణాః సం రబ్ధాః
సర్పంతీత్యేవమాససృపుస్తే హ సముపవిశ్య హించక్రుః ॥ ॥ 1.12.4 ॥

ఓ3మదా3మోం3పిబా3మోం3 దేవో వరుణః
ప్రజపతిః సవితా2న్నమిహా2ఽఽహరదన్నపతే3ఽన్నమిహా
2ఽఽహరా2ఽఽహరో3మితి ॥ ॥ 1.12.5 ॥

**ఇతి ప్రథమాధ్యాయే ద్వాదశః ఖండః**

అయం వావ లోకో హాఉకారః వాయుర్హాఇకారశ్చంద్రమా
అథకారః. ఆత్మేహకారోఽగ్నిరీకారః ॥ ॥ 1.13.1 ॥

ఆదిత్య ఊకారో నిహవ ఏకారో విశ్వే దేవా
ఔహో ఇకారః ప్రజపతిర్హింకారః ప్రాణః స్వరోఽన్నం యా వాగ్విరాట్॥ ॥ 1.13.2 ॥

అనిరుక్తస్త్రయోదశః స్తోభః సంచరో హుంకారః ॥ ॥ 1.13.3 ॥

దుగ్ధేఽస్మై వాగ్దోహం యో వాచో దోహోఽన్నవానన్నాదో భవతి
య ఏతామేవం సామ్నాముపనిషదం వేదోపనిషదం వేదేతి ॥ ॥ 1.13.4 ॥

**ఇతి ప్రథమాధ్యాయే త్రయోదశః ఖండః**

**ఇతి ప్రథమోఽధ్యాయః**

## ద్వితీయోఽధ్యాయః

సమస్తస్య ఖలు సామ్న ఉపాసనం సాధు యత్ఖలు సాధు
తత్సామేత్యాచక్షతే యదసాధు తదసామేతి ॥ ॥ 2.1.1 ॥

తదుతాప్యాహుః సామ్నైనముపాగాదితి సాధునైనముపాగాదిత్యేవ
తదాహురసామ్నైనముపాగాదిత్యసాధునైనముపగాదిత్యేవ తదాహుః ॥ ॥ 2.1.2 ॥

అథోతాప్యాహుః సామ నో బతేతి యత్సాధు భవతి సాధు బతేత్యేవ
తదాహురసామ నో బతేతి యదసాధు భవత్యసాధు బతేత్యేవ తదాహుః ॥ ॥ 2.1.3 ॥

స య ఏతదేవం విద్వానసాధు సామేత్యుపాస్తేఽభ్యాశో హ యదేనం
సాధవో ధర్మా ఆ చ గచ్ఛేయురుప చ నమేయుః ॥ ॥ 2.1.4 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే ప్రథమః ఖండః**

లోకేషు పంచవిధం సామోపాసీత పృథివీ హింకారః
అగ్నిః ప్రస్తావోఽన్తరిక్షముద్గీథ ఆదిత్యః ప్రతిహారో
ద్యౌర్నిధనమిత్యూర్ధ్వేషు ॥ ॥ 2.2.1 ॥

అథావృత్తేషు ద్యౌర్హింకార ఆదిత్యః
ప్రస్తావోఽన్తరిక్షముద్గీథోఽగ్నిః ప్రతిహారః పృథివీ నిధనమ్ ॥ ॥ 2.2.2 ॥

కల్పంతే హాస్మై లోకా ఊర్ధ్వాశ్చావృత్తాశ్చ య ఏతదేవం
విద్వాంల్లోకేషు పంచవిధం సామోపాస్తే ॥ ॥ 2.2.3 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే ద్వితీయః ఖండః**

వృష్టౌ పంచవిధం సామోపాసీత పురోవాతో హింకారో
మేఘో జాయతే స ప్రస్తావో వర్షతి స ఉద్గీథో విద్యోతతే
స్తనయతి స ప్రతిహారః ఉద్గృహ్ణాతి తన్నిధనమ్ ॥ ॥ 2.3.1 ॥

వర్షతి హాస్మై వర్షయతి హ య ఏతదేవం
విద్వాన్వృష్టౌ పంచవిధం సామోపాస్తే ॥ ॥ 2.3.2 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే తృతీయః ఖండః**

సర్వాస్వప్సు పంచవిధం సామోపాసీత మేఘో యత్సంప్లవతే
స హింకారో యద్వర్షతి స ప్రస్తావో యాః ప్రాచ్యః స్యందంతే
స ఉద్గీథో యాః ప్రతీచ్యః స ప్రతిహారః సముద్రో నిధనమ్ ॥ ॥ 2.4.1 ॥

న హాప్సు ప్రైత్యప్సుమాన్భవతి య ఏతదేవం
విద్వాన్సర్వాస్వప్సు పంచవిధం సామోపాస్తే ॥ ॥ 2.4.2 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే చతుర్థః ఖండః**

ఋతుషు పంచవిధం సామోపాసీత వసంతో హింకారః
గ్రీష్మః ప్రస్తావో వర్షా ఉద్గీథః శరత్ప్రతిహారో హేమంతో నిధనమ్ ॥ ॥ 2.5.1 ॥

కల్పంతే హాస్మా ఋతవ ఋతుమాన్భవతి య ఏతదేవం
విద్వానృతుషు పంచవిధం సామోపాస్తే ॥ ॥ 2.5.2 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే పంచమః ఖండః**

పశుషు పంచవిధం సామోపాసీతాజా హింకారోఽవయః
ప్రస్తావో గావ ఉద్గీథోఽశ్వాః ప్రతిహారః పురుషో నిధనమ్ ॥ ॥ 2.6.1 ॥

భవంతి హాస్య పశవః పశుమాన్భవతి య ఏతదేవం
విద్వాన్పశుషు పంచవిధం సామోపాస్తే ॥ ॥ 2.6.2 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే షష్ఠః ఖండః**

ప్రాణేషు పంచవిధం పరోవరీయః సామోపాసీత ప్రాణో
హింకారో వాక్ప్రస్తావశ్చక్షురుద్గీథః శ్రోత్రం ప్రతిహారో
మనో నిధనం పరోవరీయాంసి వా ఏతాని ॥ ॥ 2.7.1 ॥

పరోవరీయో హాస్య భవతి పరోవరీయసో హ లోకాంజయతి
య ఏతదేవం విద్వాన్ప్రాణేషు పంచవిధం పరోవరీయః
సామోపాస్త ఇతి తు పంచవిధస్య ॥ ॥ 2.7.2 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే సప్తమః ఖండః**

అథ సప్తవిధస్య వాచి సప్తవిధం సామోపాసీత
యత్కించ వాచో హుమితి స హింకారో
యత్ప్రేతి స ప్రస్తావో యదేతి స ఆదిః ॥ ॥ 2.8.1 ॥

యదుదితి స ఉద్గీథో యత్ప్రతీతి స ప్రతిహారో
యదుపేతి స ఉపద్రవో యన్నీతి తన్నిధనమ్ ॥ ॥ 2.8.2 ॥

దుగ్ధేఽస్మై వాగ్దోహం యో వాచో దోహోఽన్నవానన్నాదో భవతి
య ఏతదేవం విద్వాన్వాచి సప్తవిధం సామోపాస్తే ॥ ॥ 2.8.3 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే అష్టమః ఖండః**

అథ ఖల్వముమాదిత్యం సప్తవిధం సామోపాసీత సర్వదా
సమస్తేన సామ మాం ప్రతి మాం ప్రతీతి సర్వేణ సమస్తేన సామ ॥ ॥ 2.9.1 ॥

తస్మిన్నిమాని సర్వాణి భూతాన్యన్వాయత్తానీతి
విద్యాత్తస్య యత్పురోదయాత్స హింకారస్తదస్య
పశవోఽన్వాయత్తాస్తస్మాత్తే హిం కుర్వంతి
హింకారభాజినో హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.2 ॥

అథ యత్ప్రథమోదితే స ప్రస్తావస్తదస్య మనుష్యా
అన్వాయత్తాస్తస్మాత్తే ప్రస్తుతికామాః ప్రశంసాకామాః
ప్రస్తావభాజినో హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.3 ॥

అథ యత్సంగవవేలాయాంస ఆదిస్తదస్య వయాంస్యన్వాయత్తాని
తస్మాత్తాన్యంతరిక్షేఽనారంబణాన్యాదాయాత్మానం
పరిపతంత్యాదిభాజీని హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.4 ॥

అథ యత్సంప్రతిమధ్యందినే స ఉద్గీథస్తదస్య
దేవా అన్వాయత్తాస్తస్మాత్తే సత్తమాః
ప్రాజాపత్యానాముద్గీథభాజినో హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.5 ॥

అథ యదూర్ధ్వం మధ్యందినాత్ప్రాగపరాహ్ణాత్స
ప్రతిహారస్తదస్య గర్భా అన్వాయత్తాస్తస్మాత్తే
ప్రతిహృతానావపద్యంతే ప్రతిహారభాజినో హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.6 ॥

అథ యదూర్ధ్వమపరాహ్ణాత్ప్రాగస్తమయాత్స
ఉపద్రవస్తదస్యారణ్యా అన్వాయత్తాస్తస్మాత్తే పురుషం
దృష్ట్వా కక్షంశ్వభ్రమిత్యుపద్రవంత్యుపద్రవభాజినో హ్యేతస్య సామ్నః ॥ ॥ 2.9.7 ॥

అథ యత్ర్పథమాస్తమితే తన్నిధనం తదస్య
పితరోఽన్వాయత్తాస్తస్మాత్తాన్నిదధతి నిధనభాజినో
హ్యేతస్య సామ్న ఏవం ఖల్వముమాదిత్యం సప్తవిధం సామోపాస్తే ॥ ॥ 2.9.8 ॥

**ఇతి ద్వితీయాధ్యాయే నవమః ఖండః**

అథ ఖల్వాత్మసంమితమతిమృత్యు సప్తవిధం సామోపాసీత
హింకార ఇతి త్ర్యక్షరం ప్రస్తావ ఇతి త్ర్యక్షరం తత్సమమ్ ॥ ॥ 2.10.1 ॥

ఆదిరితి ద్వ్యక్షరం ప్రతిహార ఇతి చతురక్షరం తత ఇహైకం తత్సమమ్ ॥ ॥ 2.10.2 ॥

ఉద్గీథ ఇతి త్ర్యక్షరముపద్రవ ఇతి చతురక్షరం
త్రిభిస్త్రిభిః సమం భవత్యక్షరమతిశిష్యతే త్ర్యక్షరం తత్సమమ్ ॥ ॥ 2.10.3 ॥

నిధనమితి త్ర్యక్షరం తత్సమమేవ భవతి
తాని హ వా ఏతాని ద్వావింశతిరక్షరాణి ॥ ॥ 2.10.4 ॥

ఏకవింశత్యాదిత్యమాప్నోత్యేకవింశోవా ఇతోఽసావాదిత్యో
ద్వావింశేన పరమాదిత్యాజ్జయతి తన్నాకం తద్విశోకమ్ ॥ ॥ 2.10.5 ॥

